| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : డా॥ తిరుమల శ్రీనివాసాచార్య | | | సంగీతం | : కె. రామాచారి |

# 70. నా హృదయం

ప ॥ నా హృదయం పురులు విప్పి లేచింది
జగతిలోని సొగసులన్ని చూచింది ॥ నా హృదయం ॥

చ ॥ 1 పరుగెత్తే కిరణాలకు బాసలు నేర్పాలని
పడిలేచే కెరటాలకు పాఠం చెప్పాలని
నీలి నీలి మబ్బులతో లీలగ మాటాడ
పాలవన్నె మెరుపులతో పాటలెన్నో పాడ ॥ నా హృదయం ॥

చ ॥ 2 రవిబింబం వెలుగులన్ని యువకులలో నింపాలని
అందమైన తారలతో హారాలను అల్లాలని
ఇంద్రధనువు అందాలు చంద్రుని అనుబంధాలు
గగనసీమ సొగసులన్ని కవితలలో దింపాలని ॥ నా హృదయం ॥